ప్రజాశక్తి

గురువారం 27 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

జిల్లాలో ప్రధాన సమస్యల పరిష్కారానికి

నూతన ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలి

సిపిఎం జిల్లా కమిటీ విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వాలు కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ కోరింది. ఆ పార్టీ జిల్లా కమిటి సమావేశం ఈ నెల 25న సుందరయ్యభవన్‌లో జరిగింది. సమావేశ తీర్మానాలను పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఉన్న సానుకూలతను ఉపయోగించుకొని జిల్లా అభివృద్ధికి, పెండింగ్ సమస్య పరిష్కారానికి, ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలని కోరారు. కొత్త ప్రభుత్వంపై ప్రజలకు అనేక ఆశలు ఉన్నాయని తెలిపారు. కొన్ని తక్షణ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జూన్ నాలుగు నుంచి నిలిచిపోయిందని తెలిపారు. వ్యవసాయ కూలీల ఉపాధికి ఎంతగానో ఉపయోగపడే ఈ పథకం ఆగిపోవడం దారుణమన్నారు. కూలీలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే ఆ పథకాన్ని కొనసాగించి.. కూలీలకు పనులు కల్పించాలని కోరారు. ఇటీవల జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటించిందని తెలిపారు. రబీలో పంట నష్టపోతే ఇప్పుడు వచ్చి అంచనాలు పేరుతో హడావుడి చేశారని పేర్కొన్నారు. జిల్లాలో 22 మండలాలలో 29,713 హెక్టార్లలో పంట నష్టపోయిన 36,147 మంది రైతులను ఆదుకునేందుకు తక్షణ సాయం విడుదల చేయాలని కోరారు. కొత్తప్రభుత్వం ఏర్పడిన తరువాత మధ్యాహ్న భోజనం, ▶ 2లో

టమోత..

కిలో రూ.100కు

చేరిన వైనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కూరగాయల ధరలు చుక్కల నంటుతున్నాయి. టమోటా ధర కిలో రూ.100కు చేరింది. ఉత్పత్తి తగ్గిపోవడంతో అన్ని రకాల కూరగాయల ధరలకు రెక్కలొచ్చాయి. గతంలో ప్రతిరోజూ పది టన్నుల టమోటాలు యర్రగొండపాలెం ప్రాంతంలో అమ్ముడు పోయేవి. ధర పెరగడంతో రెండు టన్నులు కూడా అమ్ముడుపోయే పరిస్థితి లేదు. స్థానికంగా టమోటా దిగుబడి లేకపోవడంతో మదనపల్లి నుంచి టమోటాలు ఇక్కడి వస్తున్నాయి. డిమాండ్‌కు సరిపడా సరుకు రాకపోవడంతో ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. సామాన్యులు కూరల్లో టమోటాలకు బదులుగా చింతపండు, మామిడి కాయలు, చింత చిగురు వినియోగించుకుంటున్నారు. టమోటాలతో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా భారీగా పెరిగాయి. కూరగాయల ధరలు పెరగడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. యర్రగొండపాలెం ప్రాంతంలో ప్రజలు ఏ రోజుకా రోజు కూరగాయలు కొనుగోలు చేస్తారు. దీంతో తోపుడు బండ్ల వ్యాపారులు కాలనీల్లో తిరుగుతూ కూర గాయలు విక్ర యిస్తుంటారు. వాటి ధరలు అధికంగా ఉండటంతో తోపుడు బండ్ల వ్యాపారులు కాలనీలకు రావడమే మానేశారు. టమోటా ధరలు తగ్గించాలని, లేకుంటే సబ్సిడీ పైన అయినా ఇవ్వాలని మహిళలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

టమోటా ధర తగ్గించాలి

కేశనపల్లి సుబ్బమ్మ, గృహిణి, యర్రగొండపాలెం

టమోటా ధరలు కేజీ రూ. వందకు చేరడంతో భారంగా మారింది. గత ఏడాది ఇదే సీజన్‌లో రూ.20 పలికిన టమోటాలు ఈ ఏడాది రూ.100 పలుకుతున్నాయి. టమోటా ధరలు తగ్గించాలి. సబ్సిడీ ద్వారా పంపిణీ చేయాలి.

ప్రజాసంక్షేమ బాధ్యతలను

సమర్ధవంతంగా నిర్వహిస్తా..

- బాధ్యతలు చేపట్టిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- తొలి రోజు 3 ఫైళ్లపై సంతకాలు..

మంత్రి స్వామికి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు



బాధ్యతలు స్వీకరిస్తున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రజలు ఆశించిన మేరకు చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సచివాలయ, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ముఖ్య మంత్రి అప్పగించిన ప్రజాసంక్షేమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. బుధవారం రాష్ట్ర సచివాలయం మూడో భవనం మొదటి అంతస్తులో కుటుంబసభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మూడు ఫైళ్లపై ఆయన సంతకాలు చేశారు. ప్రకాశం జిల్లా శింగరాయకొండలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయల సంస్థ ఆధ్వర్యంలో నడపబడుచున్న డాక్టర్ బిఆర్. అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ గ్రూప్ సిఇసి (80 సీట్స్)తో పాటు ఎంపిసి 40 సీట్స్, బైపిసి 40 సీట్స్ అదనంగా మంజూరు చేస్తూ సంతకం చేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాలకు సరఫరా చేయబడిన కూరగాయలు, పండ్లు, గుడ్లు మొదలగు సామగ్రి తాజాగా విద్యార్థులకు అందించేందుకు అనువుగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌ను మంజూరు చేస్తూ, అదేవిధంగా విద్యార్థులకు వేడి నీటిని ▶ 3లో

డ్రగ్స్ రహిత సమాజం

యువత వల్లే సాధ్యం

- ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించినా కఠినచర్యలు
- ఎస్పీ వకుల్‌జిందాల్

మాట్లాడుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-చీరాల

దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందని, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజం యువత వల్లే సాధ్యమని ఎస్పీ వకుల్‌జిందాల్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చీరాల పట్టణంలోని ఆర్.జె.ఎస్ కల్యాణమండపంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల గురించి చీరాల పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం అనేది ప్రపంచ దేశాలకు తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. అందువల్లే ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. మాదకద్రవ్యాలకు ఆకర్షితులవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది యువత, విద్యార్థులే ఉన్నారన్నారు. ఒక్కసారి మాదకద్రవ్యాలు సేవిస్తే ఏమీ కాదులే అనే ఆలోచన ధోరణిలో ఉండి.. వాటిని ఆస్వాదించేందుకు మొదలయ్యే మాదకద్రవ్యాల వినియోగం తుదకు వాటికి బానిసలుగా మారే స్థితికి చేర్చుతుందన్నారు. ఒక్కసారి వాటికి బానిసలుగా మారినవారు వాటిని పొందేందుకు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడి వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాదకద్రవ్యాల విక్రయం, అక్రమరవాణా, వినియోగం చట్ట ప్రకారం నేరమన్నారు. ఈ చర్యలకు పాల్పడితే 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధింపబడే అవకాశం ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తు యువత, విద్యార్థులపై ▶ 2లో

నూతన ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

స్కూల్ స్వీపర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిఎలను తొలగించి వారి స్థానంలో టిడిపి అనుయాయులుగా ఉన్నవారిని పెట్టుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇది సరైన పద్ధతి కాదని హితవు పలికారు. కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడవద్దని కోరారు. వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను చేర్చాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉందన్నారు. ఆ దిశగా నూతన ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. వెలిగొండ ప్రాజెక్టు రెండో సొరంగం పనులు పూర్తి చేసి, ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తే తమ సహకారం ఉంటుందన్నారు. లేని పక్షంలో ప్రజల పక్షాన నిలబడి వారి తరపున పోరాడతామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలోనే బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నాయని తెలిపారు. జిల్లా ప్రజల ఆశలు, ఆకాంక్షలు ప్రతిబింబించి.. జిల్లాలో సమస్యలకు పరిష్కారం చూపేలా బడ్జెట్ ఉండాలని కోరారు. సూపర్ స్పెషాలిటీ వైద్యశాల నిర్మాణం, దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్జ్, వానిపిక్ పరిశ్రమలు, కొత్తపట్నం హార్బర్, ఒంగోలు డైరీని సహకార రంగంలో నడపడం, సంక్షోభంలో ఉన్న గ్రానైట్, పలకల పరిశ్రమలను కాపాడేందుకు నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సమస్యలపై మంత్రి, ఎంపీ, ఇతర ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన కలిసి వచ్చే శక్తులతో కలిసి పోరాడతామని చెప్పారు.

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా వెనుకబాటు మీద, వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను చేర్చాలని సిపిఎం గత అనేక ఏళ్లుగా పోరాడుతోందని తెలిపారు. జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలని 2018లో తాము పోరాటం చేస్తే తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను జైలుకు పంపినట్లు తెలిపారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ మద్దతు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నందున వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను చేర్పేలా కృషి చేయాలని కోరారు. ఇప్పటికే కేంద్ర ప్రకటించిన వెనుకబడిన జిల్లాల జాబితాలో రాష్ట్రంలో ఏడు జిల్లాలు ఉన్నాయని, ఎనిమిదో జిల్లాగా ప్రకాశం జిల్లాను చేర్చాలని డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లకు మరమ్మత్తులు చేసి ప్రాజెక్టులో నీరు నిల్వ ఉంచి, రైతులకు సాగునీరు, తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో నిలిచిన ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, కూలీలకు రావాల్సిన పెండింగ్ డబ్బులు ఇవ్వాలని కోరారు.

డ్రగ్స్ రహిత సమాజం యువత వల్లే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఆధారపడి ఉంటుందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసలై ఉంటే, వారిని ఆ ఊబిలో నుండి బయటకు తీసుకువచ్చేందుకు పోలీస్ శాఖ సహాయం చేస్తుందన్నారు. ఎక్కడైనా, ఎవరైనా మాదకద్రవ్యాలను కలిగి ఉన్న, విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.కి లేదా ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228కు, యస్.ఇ.బి టోల్ ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేసి సమాచారం అందించాలని, సంఘంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడతామని, డ్రగ్స్‌ను దరి చేరనీయమని, ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే ఊరుకోబోమని, డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో చీరాల డిఎస్పీ బి.ప్రసాద్, డిసిపిఎస్ కన్వీనర్ దాసరి ఇమ్మానియేల్, న్యాయవాదులు శ్రీకాంత్, భానుప్రకాష్, వివిధ కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

మండల పరిధిలోని అమ్మనబ్రోలు పశు వైద్యశాల వద్ద పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ బేబిరాణి మాట్లాడుతూ పశు పోషకులు పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎల్‌డిఎ కార్య నిర్వహణాధికారి డాక్టర్ కాలేషా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ఉచిత పశువైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ రమేష్, నాగులుప్పలపాడు, త్రోవగుంట పశు వైద్యశాలల సహాయక సంచాలకులు నాగ భూషణం, బసవశంకరరావు, పశువైద్యులు డాక్టర్ కపారావు, డాక్టర్ జాస్మిన్ , డాక్టర్ సురేష్,డాక్టర్ లావణ్య, డాక్టర్ శైలజ, డాక్టర్ కెజియా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

'నేను బడికి పోతా' ర్యాలీ

ప్రజాశక్తి-దర్శి

నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా తాళ్లూరు మండలం వెలుగువారిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎ) విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, గ్రామ సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ బడిఈడు కలిగిన పిల్లలందరూ పాఠశాలలో ఉండాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నాగ సురేష్, మస్తాన్, సుబ్బారెడ్డి, సునీత, రమణమ్మ, విద్యార్థులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

దావా సమను

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA NO.609/2024
OS NO.330/2023

రావెళ్ల రమేష్ .... వాది
వర్సెస్
భీమినేని కోటేశ్వరరావు .... ప్రతివాది

To
భీమినేని కోటేశ్వరరావు
తండ్రి వెంకటేశ్వర్లు, హిందూ,
వయసు 70 సంవత్సరాలు, ఫ్లాట్ నెంబర్ 101,
శ్రీనిలయ అపార్ట్మెంట్, నిర్మల్‌నగర్ పార్క్ దగ్గర,
ఒంగోలు.

వాది మీ పైదావా దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులను పంపించిననూ మీరు తీసుకోకపోవడం వలన పేపర్ ప్రకటనకు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు కావున తేది:09-07-2024కి వాయిదావేసియున్నారు వాయిదా రోజున ఉదయం 10:30 కి పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడ మైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 09-07-2024
ఒంగోలు
తేది : 26-06-2024 ఇట్లు
V. రామానాయుడు
వాది తరపు అడ్వకేట్,
ఒంగోలు

గ్రామ పంచాయతీ కార్యాలయం

వాసేపల్లిపాడు - టంగుటూరు మండలం,

ఆర్.ఓ.సి.నెం.01/2024 **టెండర్ ప్రకటన** ది : 26-06-2024

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం వాసేపల్లిపాడు గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వాసేపల్లిపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 30-06-2024 ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు గ్రామ పంచాయతీ కార్యాలయం లో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.
2 . గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3 . పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- కె.స్వర్ణకుమార్, పంచాయతీ కార్యదర్శి
వాసేపల్లిపాడు గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం

అన్నంగి - మద్దిపాడు మండలం

ఆర్.సి.నెం.02/2024 **టెండర్ ప్రకటన** తేదీ: 24-06-2024

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం అన్నంగి గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అన్నంగి గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 28-06-2024 ఉదయం 10-00 గంటల నుండి 12-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 1-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
2.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- కె. అనూష,పంచాయతీ కార్యదర్శి
అన్నంగి గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశంజిల్లా

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఇ.పి. 51/2016
ఓ.ఎస్. 224/2014

చిలకల చెంచిరెడ్డి .... డి.హెచ్.ఆర్
వర్సెస్
నాగిరెడ్డి రామకృష్ణారెడ్డి ..... జె.డి.ఆర్
టు,
నాగిరెడ్డి రామకృష్ణారెడ్డి, తండ్రి: సుబ్బారెడ్డి
పిచ్చిగుంట్లపల్లి గ్రామం, గజ్జలకొండ (పోస్టు)
మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు డి.హెచ్.ఆర్ ఈ నెంబరు ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలం వేయించి ఈ డిక్రీ బాకీని ఇప్పించవలసినదిగా ఈ ఇ.పి.ని దాఖలు చేసియున్నారు. ఇందులో నీ ఆక్షేపణలు తెలుపుటకు 03-07-2024న వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
పురాణం సుబ్రహ్మణ్యం
అడ్వకేట్, మార్కాపురం

గ్రామ పంచాయతీ కార్యాలయం - దోర్నాల

దోర్నాల మండలం - ప్రకాశం జిల్లా

ఆర్.సి.నెం.7/2024 **టెండర్ ప్రకటన** తేదీ: 24-06-2024

ప్రకాశం జిల్లా దోర్నాల మండలం దోర్నాల గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. దోర్నాల గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 29-06-2024 ఉదయం 11-00 గంటల నుండి 12-30 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	17	రూ 100
2.	టర్న్ కాక్స్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	4	రూ 100
3.	ఎలక్ట్రీషియన్స్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	2	రూ 100
4.	డేటాఎంట్రీఆపరేటర్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- యస్.మోహన్‌రావు పంచాయతీ కార్యదర్శి
దోర్నాల గ్రామ పంచాయతీ,
దోర్నాల మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం

దొడ్డవరప్పాడు - మద్దిపాడు మండలం,

ఆర్.సి.నెం.01/2024 **టెండర్ ప్రకటన** తేదీ: 24-06-2024

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం దొడ్డవరప్పాడు గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. దొడ్డవరప్పాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 29-06-2024 ఉదయం 10-00 గంటల నుండి 12-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 1-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. ఎ మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	2	రూ 100
2.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- ఎన్.వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి
దొడ్డవరప్పాడు గ్రామ పంచాయతీ,
మద్దిపాడు మండలం, ప్రకాశంజిల్లా

ప్రజాశక్తి 3
గురువారం 27 జూన్ 2024

ఉద్యోగాలకు తిప్పలు తెచ్చుకోవద్దు

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-పామూరు

అధికారులు అవినీతి, తప్పులు చేసి తమ ఉద్యోగాలకు తిప్పలు తెచ్చుకోవద్దని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి హెచ్చరించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి గంగసాని లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారులపై ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్లంపురం ఎంపిటిసి బొల్లా నరసింహారావు మాట్లాడుతూ పామూరులో పోస్ట్‌మార్టం సౌకర్యం లేక ఎవరైనా ప్రమాదాల్లో చనిపోతే వారి మృతదేహాన్ని కనిగిరి తీసుకెళ్లాల్సి వస్తున్నట్లు తెలిపారు. అందు కోసం రూ.20 వేలు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. అధికారులు స్పందించి పామూరులో పోస్టు మార్టం సౌకర్యం కల్పిం చాలని కోరారు. ఎంపిటిసి వెంకటేశ్వర్లు, సర్పంచులు మాట్లాడుతూ మండలంలో 5వేల ఎకరాలు చుక్కల భూమిలో నమోదైనట్లు తెలిపారు. ఆ సమస్యను పరిశీలించాలని కోరారు. గ్రామాల్లో విద్యుత్తు సమస్య ఉందని పరిష్కరించాలని కోరారు. సమస్యలను వచ్చే సమావేశానికి పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గతంలో జగనన్న కాలనీలో ఇల్లు కట్టుకోలేని వారి జాబితా అంద జేయాలని హౌసింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పొట్ల ప్రతాప్ రెడ్డి, తహశీల్దారు షాహిదా, ఎంఇఒ వెంకటేశ్వర్లు, నాయకులు పువ్వాడ వెంకటేశ్వర్లు, బైరెడ్డి జయరామిరెడ్డి,బోయల నారాయణరెడ్డి, యారవ శ్రీనివాసులు, తూర్పు కోడుగులపాడు ఎంపిటిసి బొట్ల మల్లికార్జున, సర్పంచి కొండబాబు, పాల్గొన్నారు.

అంటువ్యాధుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

వర్షాకాలంలో ప్రజలకు అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, అంటువ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్, శానిటేషన్ సిబ్బందిని నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంతరావు ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పైప్‌లైన్‌ల లీకేజీలను అరికట్టాలని, రోజువారి నీటి సరఫరాను పర్యవేక్షించాలని అసిస్టెంట్ ఇంజినీర్లకు సూచించారు. వార్డు అమెనిటిస్ సెక్రటరీల ద్వారా రెసిడ్యుల్ క్లోరిన్ పరీక్షలను సక్రమంగా నిర్వహిస్తూ నీటి నాణ్యతను తనిఖీ చేయించాలన్నారు. నగరంలోని పాట్ హోల్స్ గుర్తించి, పాట్‌హోల్స్ ప్యాచ్‌పనులను తక్షణమే చేపట్టాలని చెప్పారు. వీధి ధీపాలను పర్యవేక్షించి, ఎక్కడైనాలైట్లు వెలగకపోతే మర మ్మతులు చేయించాలని సూచించారు. మురుగు కాల్వల్లో సిల్ట్ తొలగించడం, పారిశుధ్య పనులు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు.

'అగ్నిపథ్'ను రద్దు చేయాలని నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-పొదిలి

అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ అగ్నిపథ్ పథకం ద్వారా ఉద్యోగంలో చేర్చుకొని నాలుగేళ్ల తర్వాత ఇంటి పంపుతారని తెలిపారు. అగ్ని ప్రథకం ద్వారా 100 మందిని రిక్రూట్మెంట్ చేసుకుంటే అందులో కేవలం 25 మందిని శాశ్వత ఉద్యోగులుగా తీసుకుంటారని, మిగతా 75 మందిని నాలుగేళ్ల తర్వాత ఇంటికి పంపే పరిస్థితి ఉందన్నారు. దేశరక్షణ విషయంలో బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రక్షణశాఖలో ఖాళీగా ఉన్న 1,04,653 పోస్టులను తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు పుట్టా సుబ్బారావు, ఎఐఎస్ఎఫ్ నాయకులు పవన్ కళ్యాణ్, స్టాలిన్, అశోక్ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ భవనం పరిశీలన

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరిలోని అన్న క్యాంటీన్ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్ సేవలు త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. అన్న క్యాంటీన్ భవనానికి సంబంధించిన చిన్నపాటి మరమ్మతులను పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు ఎంతగానో దోహాలు పడతాయని తెలిపారు. త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభినున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, . షేక్ ఫిరోజ్, అహ్మద్ , కొట్టే ప్రసాద్, శ్రీను, క్రాంతి శీను, ఐవి. నారాయణ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. గ్రంథపాలకుడు వెంకటసుబ్బారెడ్డికి కొన్ని సూచనలు చేశారు. సభ్యత్వాలను పెంచాలని చెప్పారు. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-పుల్లలచెరువు : టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని టిడిపి మండల బాధ్యులు పయ్యావుల ప్రసాద్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి కూటమి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సారథ్యంలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి గూడూరి ఎరిక్షన్‌బాబు అందుబాటులో ఉంటారన్నారు. కార్యకర్తలకు సమస్యలు ఉంటే ఎరిక్షన్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కోరారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు హౌసింగ్ బోర్డులోని శక్తి సదన్ (హోం)కు సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజ్‌కుమార్ కనపర్తి ఆర్థిక సహకారంతో బియ్యం బస్తాలు, నూనె డబ్బాలు, కందిపప్పు తదితర నిత్యావసర వస్తువులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్‌బాషా, ఆంధ్రప్రదేశ్ మహిళ అభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు టి.అరుణ, ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, తెలుగు మహిళా నాయకురాలు అరుణారెడ్డి పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి- టంగుటూరు

టంగుటూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు విన్నకోట వీరభద్రరావు (77) బుధవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు శిఖా ఇజ్రాయేలు, కార్యదర్శి షేక్ మౌలా సాహెబ్, తలారి ఏసురత్నం, సంఘ సభ్యుడు శ్రీనివాసరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

గృహోకరణాలు దగ్ధం

ప్రజాశక్తి- రాచర్ల :

రాచర్లలోని బీసీ కాలనీ చివరి బజార్‌లో బుధవారం విద్యుత్ హైఓల్టేజీ వచిచంది. దీంతో పలు గృహాలోని ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, కూలర్లు, ఇన్వెర్టర్లు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న లైన్‌మెన్ రామ లింగయ్య హుటాహుటిన విద్యుత్ సరఫరాను ఆపివేశారు. ఎడిఇ శేషగిరిరావు, ఎఇ బాల గురవయ్య కాలనీలో పరిశీలించారు. చెట్లు కొమ్మలు విద్యుత్ తీగలు తగలడం వల్ల హైవోల్టేజీ వచ్చినట్లు గుర్తించారు.

ప్రజా సంక్షేమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తా..

(మొదటిపేజీ తరువాయి)

అందించేందుకు పాఠశాలలో సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కూడా కల్పిస్తూ.. ఫైళ్లపై సంతకాలు చేశారు. ఈ రెండు పైలట్ ప్రాజెక్టుల ఫలితాల ఆధారంగా రాష్ట్రమంతా వీటిని విస్తరింప చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. షెడ్యూలు తెగలకు చెందిన విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయడంలో సాంఘిక సంక్షేమశాఖ నోడల్ శాఖగా పని చేస్తుందని, ఆగిపోయిన ఫీజు బకాయిలను చెల్లించడానికి బడ్జెట్ మంజూరు చేయించేందుకు కషి చేస్తానని పేర్కొన్నారు. 2023-24 సంవత్సానికి వివిధ పథకాల ద్వారా ఉన్న బకాయిలను మంత్రి వివరించారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివద్ధికి పూర్తి స్థాయిలో కషి చేస్తామని, వికలాంగులకు ప్రత్యేక పాఠశాలలు, హాస్టళ్ళ, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడమే కాకుండా, వారికి జీవనోపాధి కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేస్తామని పేర్కొన్నారు. వయో వద్ధుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు

మంత్రిగా డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి బుధవారం నాడు అమరావతి సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన మంత్రి స్వామిని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఉమ్మడి జిల్లాలోని శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్.విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, శాసనసభ్యులు ఎంఎం.కొండయ్య, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎర్రగొండపాలెం ఇన్చార్జి ఎరిక్షన్‌బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు కలిసి.. శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య మంత్రిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి కొండపి నియోజకవర్గం నుంచి టిడిపి నాయకులు భారీగా హాజరయ్యారు.

దర్శి అభివృద్ధికి సహకరించాలి : లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

మంత్రి బీసీ. జనార్ధన్ రెడ్డితో గొట్టిపాటి లక్ష్మి , తదిలరులు

రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ. జనార్ధన్‌రెడ్డిని టిడిపి కూటమి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఏపీ సచివాలయంలో మంత్రిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందిన తెలిపారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని రోడ్ల అభివద్ధి గురించి చర్చించారు. దర్శి నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, వాటి అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి నట్లు గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి నియోజకవర్గంలోని అధ్వానంగా ఉన్న రోడ్డు అభివృద్ధికి అవసరమైన నివేదికలు తయారు చేసి పంపాలని మంత్రి సూచించినట్లు ఆమె తెలిపారు. ఆర్అండ్ బి మంత్రిని కలిసిన వారిలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, కందుకూరు ఎమ్మెల్యే, ఇంటూరి నాగేశ్వరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్, చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య, మాజీ ఎమ్మెల్యే పోతుల రామరావు, నారపుశెట్టి పాపారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఉన్నారు.

విద్యార్థుల మానవహారం

ప్రజాశక్తి-పొదిలి

విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పొదిలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి ఈశ్వరయ్య అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ మారక ద్రవ్యాలకు దూరంగా ఉండడం వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేసి వాటికి దూరంగా ఉండవలసిన ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి సెబ్‌ఇన్‌స్పెక్టర్ బి.ఈశ్వరరావు, సిబ్బంది, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం తారవాణి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బజారు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- కనిగిరి

రైతు బజార్‌ను త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకు రానున్నటు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. తహశీల్దారు కార్యాల యం సమీపంలో మార్కెటింగ్ శాఖ నిధులు ద్వారా రూ.95 లక్షలతో నిర్మిస్తున్న రైతు బజార్‌కు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ సాల్మన్ రాజు, టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, క్రాంతి శ్రీను, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి,షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, ఐవి. నారాయణ, సద్గురు మూర్తి, కోటా సురేష్, అచ్చాల రవి, తమ్మినేని సురేంద్ర రెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, నారపరెడ్డి వెంకటరెడ్డి, కొట్టే ప్రసాద్, పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాల సందర్శన

పామూరు : కస్తూరిబా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సమస్యలు రాకుండా ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక కస్తూరిబా పాఠ శాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు ప్యాడ్లు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరుణ కుమారి, కెజిబివి ప్రిన్సిపల్ కె.సంజన, నాయకులు పువ్వాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రైవేట్ వ్యక్తులు ముద్రించిన పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలను విద్యార్థులకు విక్రయించొద్దని విద్యా శాఖ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, విద్యాహక్కు చట్టప్రకారం ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో పుస్తకాలు, యూనిఫాం అమ్మే విద్యా సంస్థలుపై, అనుమతులు లేని కాలేజీల్లో అడ్మిషన్స్ నిలుపుదల చేయాలనీ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యజమాన్యాలు ప్రభుత్వం ఉత్తర్వులను తుంగలో తొక్కి ఇష్టారీతిన పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ విద్యార్థులకు విక్రయిస్తున్నారని అన్నారు. వీటిపై చర్యలకు విద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీలు, స్కూల్స్‌లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. అక్రమ అమ్మకాలవైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం వల్లనే బహిరంగంగా అమ్ముతున్నారని అన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ రూపొందించిన సిలబస్ పుస్తకాలు ఉపయోగించాల్సి ఉందని అన్నారు. కానీ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు పబ్లిషర్స్‌తో జట్టు కట్టి తల్లిదండ్రుల నుంచి భారీగా డబ్బు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులకు కూడా ప్రభుత్వం రూపొందించిన సిలబస్ పుస్తకాలను అందించాల్సి ఉన్నా దాన్ని యాజమన్యాలు బేఖాతరు చేస్తున్నాయని అన్నారు. అమ్మఒడి వచ్చినప్పుడు ఫీజులు కడుదురు, ముందు అడ్మిషన్ ఫీజు చెల్లించండి అంటూ రూ2వేల నుంచి రూ.5వేలు అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తున్నారని అన్నారు. చేరిన తర్వాత చదవాలంటే తమ దగ్గరే పుస్తకాలు,యూ నిఫామ్ కొనాలని, బయట కొనడానికి వీల్లేదనీ తల్లిదండ్రులపై ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. లేదా టీసీ తీసుకొని సర్టిఫికెట్స్ తీసుకొని బయటకు వెళ్లాలంటే ఫీజు రూ.20వేలు లేదా రూ.30వేలు కట్టి వెళ్లాలంటూ భయపెడుతున్నారని అన్నారు. రూ.3వేల నుండి రూ.10వేల వరకు యూనిఫామ్, పుస్తకాల పేరుతో అక్రమ వసూళ్లు చేస్తున్నారని అన్నారు. విద్యా శాఖ అధికారులు తక్షణమే పట్టణంలోని విద్యా సంస్థల్లో పరిశీలన చేసి పుస్తకాలు, యూనిఫాం అమ్మటాని ఆరికట్టాలిని డిమాండ్ చేశారు. కొన్ని కాలేజీల్లో దొంగ ర్యాంకులు, మార్కులు ప్రచారం చేసుకొంటూ ఎటువంటి అనుమతిలు లేకుండా కాలేజీల్లో అడ్మిషన్స్ చేసుకొంటున్నారని అన్నారు. అనుమతులు లేని కాలేజీల్లో అడ్మిషన్స్ నిలిపివేయాలని, విద్యార్థులు నష్ట పోకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వై నవీన్, జి ప్రవీణ్ పాల్గొన్నారు.


పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఖాతాదారుల అవసరాలు తీర్చడమే లక్ష్యం

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణ కేంద్రమైన రేపల్లెలో నూతనంగా నిర్మించిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ రేపల్లె బ్రాంచ్ నూతన భవన ప్రారంభించారు. తొలుత భవన ప్రారంభోత్సవంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ కె ప్రమోద్ కుమార్ రెడ్డి పూజాలు నిర్వహించారు. రీజనల్ మేనేజర్ చిరుమామిళ్ల శ్రీనివాస్ బ్యాంక్ భవనాన్ని ప్రారంభించారు. భవనంలో ఇతర విభాగాలు ప్రారంభించిన జనరల్ మేనేజర్ బివి రమణరావు, రేపల్లె బ్రాంచ్ మేనేజర్ కె శ్రీమన్నారాయణ, జనరల్ మేనేజర్ పి వీరారెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 40ఏళ్లుగా ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తూ రూ.100కోట్ల వ్యాపారంతో బ్యాంకు బ్రాంచి ఉన్నట్లు తెలిపారు. తమ ఖాతాదారులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారి అవసరాలు, ఆకాంక్షలు తీర్చడమే లక్ష్యంగా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సేవలు అందిస్తుందని అన్నారు. రైతులు, స్వయం సహాయక బృందాలు, సమాజంలోని ఇతర అణగారిన వర్గాలకు ఆర్థిక సాయం అందించడంలో బ్యాంకు అన్నివేళలా ముందుంటుందని అన్నారు. ఖాతాదారులకు బేసిక్ మొబైల్ ఫోన్ ద్వారా ఇంటర్నెట్ కనెక్షన్, యూపీఐ ద్వారా మొబైల్ రీచార్జి, గ్యాస్ బుకింగ్, కరెంటు బిల్లు చెల్లించడం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఖాతాదారులు తమ డిపాజిట్ ఖాతాలకు నామినేషన్ నమోదు చేసుకునే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. నూతన డిజిటల్ సేవల ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

బ్యాంకు ప్రారంభిస్తున్న చైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి

సాహుమహారాజ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక పరివర్తన భవన్లో సాహు మహారాజ్ 150వ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. మంద జోసెఫ్ అధ్యక్ష వహించారు. బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి బాబురావు, సిపిఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మనం కోటేశ్వరరావు తదితరులు సాహుమహారాజు చిత్ర పటానికి పూల మాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో గద్దల రోషన్ బాబు, రమేష్, యెహెూన్ పాల్గొన్నారు.

బాపట్ల : రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 150వ జయంతి బిఎస్‌పి ఆధ్వర్యంలో చీలు రోడ్డు సెంటర్లో బుధవారం నిర్వహించారు. బీఎస్పీ నాయకుడు గుదే రాజారావు మాట్లాడారు. దేశంలో సామాజికంగా వెనుకబడిన వర్గాల ఉన్నతికి కృషి చేశారని అన్నారు. 1894 ఏప్రిల్ 2న సింహాసనం అధిష్టించిన సాహు వెనుకబడిన కులాల వారందరికీ పాఠశాలలు, వసతి గృహాలు ప్రారంభించి విద్యా బోధనను ఒక ఉద్యమంగా నడిపారని తెలిపారు. సాహు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు, తురుమెళ్ళ అమ్మేశ్వరావు, భాస్కరగౌడ్, కోల శరత్, ఏపూరి జోసఫ్ పాల్గొన్నారు.

సాహు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

విద్యార్థి ఫీజు కోసం రూ.5 వేల సాయం

ప్రజాశక్తి - వేటపాలెం

చీరాల మండలం దేవాంగపురికి చెందిన భాగవత్ భక్తి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక బీబీహెచ్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఫీజుకై రూ.5వేలు వితరణ చేశారు. ట్రస్ట్ చైర్మన్, విశ్రాంత ప్రొఫెసర్ కోట శివశంకరరావు విరాళ చెక్కును విద్యార్థి జగదీష్‌కు కాలేజీలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ శివశంకరరావుకు విద్యార్థి, కాలేజీ యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రధాన కూడలిలో ప్రయాణీకులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ లేళ్ళ కృష్ణమూర్తి, చల్లా వాసుదేవరావు, ప్రిన్సిపాల్ పి బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విద్యార్థికి నగదు సహాయం అందజేస్తున్న దాతలు

పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుణ్ణి అభినందిస్తున్న దేవరాజు

క్రీడాకారునికి అభినందన

ప్రజాశక్తి - చీరాల

జాతీయ స్థాయిలో చీరాల ప్రాంతానికి మంచి పేరు తెచ్చే విధంగా జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలో పథకాలు సాధించిన ఎస్‌డి ఖాజావలిని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు అభినందించారు. బుధవారం శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో పంజాబ్ రాష్ట్రం పటియాలలో జరిగిన జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో చీరాల వాస్తవ్యుడు ఖాజావలి వివిధ విభాగాల్లో రెండు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్ గెలుపొంది ఆగస్టు నెలలో యూరప్‌లోని మాల్ట దేశంలో జరిగే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్‌కు ఎంపికవడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడారు. వివిధ విభాగాల్లో చీరాల ప్రాంత యువత, క్రీడాకారులు మంచి ప్రతిభను చాటుతున్నారని అన్నారు. దేశ, ప్రపంచ స్థాయిలో చీరాలకు మంచి పేరు తేవాలని కోరురు. క్రీడాకారులను దాతలు ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖరరెడ్డి, సెక్రటరీ అన్నదాత ప్రసాద్, అమరేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

దాతల సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

దాతల సహకారాన్ని సక్రమంగా ఉపయోగించుకుని ఉన్నత విద్యా ప్రమాణాలు సాధించాలని ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు ఉప్పుటూరి మురళీకృష్ణ సూచించారు. స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు దాతలు కొల్ల రాజా సుజాత దంపతులు విద్యార్థులకు ఇచ్చిన పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్, వాటర్ బాటిల్స్‌ను మురళీకృష్ణ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణంశెట్టి రమేష్ బాబు, పిపివిఎస్ అధ్యక్షులు ఎస్‌కె అహమ్మద్ భాష, కె పార్వతి, దాతలు కొల్లా రాజా సుజాత దంపతులు, ఎల్ శంకర్, కె పార్వతి, హెచ్ఎం ఎస్ఎస్ అవని, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

గొట్టిపాటికి పుష్పగుచ్చం అందజేస్తున్న తంగిరాల సౌమ్య

'గొట్టిపాటి'కి తంగిరాల సత్కారం

ప్రజాశక్తి - అద్దంకి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సచివాలయంలో నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య బుధవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎంఇఒ గోపి

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం ప్రాథమిక పాఠశాల (ఎఎ) నందు విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్ బుధవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పెడవల్లి శ్రీనివాసరావు 36 మంది విద్యార్థులకు తన సొంత నిధులు రూ.10వేలతో అందించారు. ఈ సందర్భంగా ఎంఇఒ గోపి మాట్లాడుతూ దాతలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువులో పోటీ ఉంటేనే రాణిస్తారని చెప్పారు. అందు వలన చదువులో ఒకరితో ఒకరు పోటీ పడి చదవాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పి రవి కుమార్, ఉపాధ్యాయురాలు ఎస్‌కె నీలోఫర్, పెడవల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు

ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

గత సంవత్సరం 2023-24లో మండలంలోని గురకాయపాలెంలోని కోడూరి జాయ్ హదస్సా (బుద్ధి మాంద్యత) ఉన్నత పాఠశాల్లో 10వ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. తిమ్మాయపాలెంలోని పందిరి ప్రశాంత్ ఉన్నత పాఠశాల నందు 10వ తరగతిలో ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. జిల్లా ఐఈ కో ఆర్డినేటర్ మట్టా జ్యోత్స్న అధ్యక్షతన జరిగిన సభలో ప్రథమ, ద్వితీయ శ్రేణుల్లో ఉత్తీర్ణత సాధించినందుకు అద్దంకి మండలం నుండి వీరిద్దరు విద్యార్థులను జిల్లా సమగ్ర శిక్ష ఆఫీసు నందు జరిగిన కార్యక్రమానికి శిక్షణకు పంపారు. జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఎం వెంకట సుధాకరరావు చేతుల మీదుగా విద్యార్థులకు మెమెంటోలు అందించి ప్రత్యేకంగా అభినందించారు. జ్యోత్స్న మాట్లాడుతూ అద్దంకి భవిత కేంద్రం ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనాను అభినందించారు. ఎంఇఒ డి గంగాధరరావు, బి సుధాకరరావు 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి బహుమతులు అందుకున్న ఇద్దరు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టి ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

- పురాతన కట్టడంపై అంతస్తుల నిర్మాణం
- అనుమతి లేకున్నా అడ్డుకోని అధికారులు
- విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన

అరవింద సమగ్ర విద్యాకేంద్రం

పురాతన భవనంపై నాల్గవ అంతస్తు నిర్మాణం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని ఎస్‌వికెపి కళాశాల రోడ్డులో అరవింద సమగ్ర విద్యాకేంద్రం గతంలో నిర్మించారు. నాలుగు దశాబ్దాలకు పైగా అక్కడి పాఠశాల నిర్వహణలో ఉంది. ఆ పాఠశాల భవనాలు జమానా కాలంలో నిర్మించినవే...! ఆ భవనాలన్నీ పైన పటారం.. లోన లోటారం అన్నట్లుగా ఉన్నాయి. పైపై మెరుగులతో బాగున్నట్లు కనిపించినా... లోపల అంతా దెబ్బతింది. అయినప్పటికీ పురాతన కట్టడాలపై అంతస్తుల నిర్మాణాలు చేపట్టారు. పాత భవనంపై మరింత బరువు పెరిగేలా కొత్తగా కట్టడం చేపట్టడంపై ఏదైనా ప్రమాదం జరిగిందంటే తమ భవిష్యత్ ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కాపురం పట్టణంలో మొదటి దశలో స్థాపించిన పాఠశాలల్లో అరవింద సమగ్ర విద్యాకేంద్రం ఒకటి. అప్పట్లో నిర్మించిన భవనాల్లో నేటికీ పాఠశాల నిర్వహణలో ఉంది. నర్సరీ నుంచి 10వ తరగతి వరకు ఇక్కడ విద్యా బోధన చేస్తున్నారు. మార్కాపురం పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి విద్యార్థులు ఇక్కడకు వచ్చి చదువుతున్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 1600 పైగా ఉంది. ఇరుకు గదుల్లో పాఠశాల నిర్వహణ సాగుతోంది. ఈ నేపథ్యంలో అక్కడ సరైన ఖాళీ ప్రదేశం లేకపోవడంతో పాత భవనాలపై అంతస్తుపై అంతస్తుల నిర్మాణం చేపట్టారు ఆ పాఠశాల యాజమాన్యం. నూతనంగా నిర్మించిన భవనాలైతే పర్వాలేదు. ఎప్పుడో కట్టించిన కట్టడాలపై అంతస్తుపై అంతస్తు నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతం నాల్గవ అంతస్తు నిర్మాణం జరిగింది. ఇటీవల వేసవి సెలవుల్లో పనులు ప్రారంభించి పాఠశాలల ప్రారంభ సమయానికి పూర్తి చేశారు. ఈ భవనాలు అంతగా శక్తి వంతంగా లేవనేది వాటిని చూస్తే తెలుస్తుంది. శిథిలావస్థకు చేరిన భవనాలపై అంతస్తుల నిర్మాణం ప్రమాదమనే నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి భవనాల్లోకి విద్యార్థులను పంపాలన్నా తల్లిదండ్రులు జంకుతున్నారు. అరవింద సమగ్ర విద్యాకేంద్రంలో నిర్మిస్తున్న భవనాలకు ఎలాంటి అనుమతులు లేవని తెలిసింది. పురపాలకుల సిఫారసుతో ఈ నిర్మాణాలు జరుగుతున్నాయని సమాచారం. ఈ నిర్మాణాలకు పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అనుమతి లేని కట్టడాలే అని తెలిసినా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఆ భవన నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేదు

పట్టణ ప్రణాళికా విభాగం అధికారి కె.శ్రీనివాస్

అరవింద సమగ్ర విద్యాకేంద్రంలో నిర్మిస్తున్న కట్టడాలను తాము ఎలాంటి అనుమతి ఇవ్వలేదని పట్టణ ప్రణాళికా విభాగం అధికారి కె.శ్రీనివాస్ తెలిపారు. అక్రమ కట్టడాల గురించి ఇప్పుడే తెలిసిందన్నారు. తక్షణమే కట్టడాలు నిలుపుదల చేస్తామని తెలిపారు.

మురుగు కాలువల్లో చెత్త తొలగింపు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-పొదిలి

పొదిలిలో పేరుకు పోయిన పారిశుధ్యం గురించి 'నగర పంచాయతీ కాలువల సొగసు చూడతరమా!' అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో బుధ వారం ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి నగర పంచాయతీ అధికారులు ఆగమేఘాల మీద స్పందించారు. మురుగు కాలువల్లో పేరుకు పోయిన చెత్తా చెదారం తొలగింపు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రజాశక్తి కథనానికి అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపట్టం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్‌జిటిల ఖాళీలు తేల్చాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-దర్శి

జిల్లాలో ఖాళీగా ఉన్న ఎస్‌జిటి పోస్టుల వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారులు రాతపూర్వకంగా ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కెవి.పిచ్చయ్య కోరారు. స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డివైఎఫ్ఐ పోరాట ఫలితమే మెగా డిఎస్‌సిని విడుదల చేసినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో కేవలం 124 ఎస్‌జిటి పోస్టులు భర్తీ చేస్తారని వివిధ పత్రికల్లో వార్తలు వస్తున్నట్లు తెలిపారు. వాస్తవంగా జిల్లాలో దాదాపు 1000 ఎస్‌జిటి పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు ఎస్‌జిటి పోస్టులు ఎన్ని ఖాళీలు ఉన్నాయో లెక్క తేల్చాలన్నారు. పోస్టు సంఖ్య లెక్క తేల్చి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆయన కోరారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఎస్‌సి అభ్యర్థులు, నిరుద్యోగులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఆర్‌జెసి.పాల్, నాయకులు కె.వెంకట్రావు, షేక్ పీరాసాహెబ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

మంత్రి స్వామికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-టంగుటూరు

తాడేపల్లి సచివాలయంలో సంక్షేమ శాఖ మంత్రిగా డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టంగుటూరు, జరుగుమల్లి మండలాలకు నాయకులు తాడేపల్లి వెళ్లి మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, పోతుల నరసింహారావు, పోతుల రాజేంద్ర ప్రసాద్, రావూరి సతీష్‌బాబు, చదలవాడ వేణు, చిడిపోతు కోటేశ్వరరావు, చిడిపోతు వెంకటేశ్వర్లు, కసుకుర్తి శ్రీధర్, టంగుటూరు మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, టంగుటూరు మాజీ సర్పంచి బెల్లం జయంతిబాబు, తెలుగు రైతు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, కామని శ్రీను, కుందేటి వెంకటరావు, జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామ మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, వట్టిగుంట శివాజీ, నలమోతు వెంకటేశ్వర్లు, టిడిపి జరుగుమల్లి మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, నర్సింగోలు మాజీ సర్పంచి పాతూరి కోటేశ్వరరావు, కొమ్మాలపాటి కృష్ణ, బత్తిన పూర్ణచంద్రరావు, రావి నాగేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షుడు ఎనిమిరెడ్డి రమేష్ రెడ్డి, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మంత్రి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏలూరి రాంబాబు

మంత్రి శుభాకాంక్షలు తెలుపుతున్న పోకూరి రవీంద్రబాబు

యర్రగొండపాలెం : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తాడేపల్లి సచివాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగు యువత మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలగాటి మల్లికార్జున నాయుడు మంత్రి స్వామిని మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువాతో సత్కరించారు.


కలెక్టర్‌ను సన్మానిస్తున్న వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

కలెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి- దర్శి

బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.

సత్తా చాటిన శ్రీసాధన విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం

ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో స్థానిక శ్రీసాధన జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఎంపిసి విభాగంలో సిహెచ్. యశశ్రీ 466/470 మార్కులతో రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించింది. బి.గోవర్ధిని 465, షేక్ హుస్సేన్ 464, కె.మల్లేశ్వరి 464, కె.నాగలక్ష్మి 463, పి.అశోక్‌రెడ్డి 462 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో పి.నవ్యశ్రీ 432/440, ఎస్.ప్రేమ్‌శ్రీరెడ్డి 428, కె.చైతన్య 428, లోకేష్ 420 మార్కులు సాధించారు. ఎంఇసి విభాగంలో ఎ.నాగసాయి 492/500 మార్కులతో రాష్ట్రంలో 2వ ర్యాంకు సాధించారు. సిఇసి విభాగంలో జి.హరిచందన్ 479, భావనారెడ్డి 477 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులతో పాటు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను శ్రీసాధన జూనియర్ కళాశాల డైరెక్టర్లు ప్రసాద్, డి.రాజగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జి.లావణ్య రమేష్‌బాబు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు అభినందించారు.

శ్రీవివేకానంద విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పొదిలి

జూనియర్ ఇంటర్ బెటర్‌మెంట్ పరీక్షా ఫలితాలలో స్థానిక శ్రీ వివేకానంద విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కళాశాలకు చెందిన ఎస్‌కె. రబ్బాని ముస్కాన్ ఎంపిసి విభాగంలో 464 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు, పొదిలి పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఎంపిసి విభాగంలో ఎన్ పూజిత 463 మార్కులు, కె.సాయి కష్ణారెడి 462, షేక్ మిస్బా హుర్రైా459 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో ఆర్. మధురాగిణి 434, జి.మనస్విని 428, కె. ఆదిలక్ష్మి 428, షేక్ సైనూర్ మిస్రీన్ 427 సాధించారు. సిఇసి విభాగంలో ఎం. కావ్య 449, పి. అరవింద 446 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కెవి. రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ ఎం.కష్ణ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భవనం శ్రీనివాసరెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో నంద్యాల శాంతారామ్ కంటి వైద్యశాల వైద్యులు అశోక్, నాగార్జున, సమీరా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి నంద్యాలలోని శాంతారామ్ కంటి వైద్యశాలలో ఉచితంగా చేస్తామని తెలిపారు. కంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు బషీర్ ఖాన్, పూల బాలబాబు, సమీర్, వాజిద్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు బలికావొద్దు

బాపట్లలో పోలీస్ అధికారులు, విద్యార్థుల ప్రతిజ్ఞ

భట్టిప్రోలులో విద్యార్థు ర్యాలీలో పోలీసులు

ప్రజాశక్తి - బాపట్ల

మాదక ద్రవ్యాలకు యువకులు, విద్యార్థులు దూరంగా ఉండాలని డిఎస్పి మురళి సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్సిసి విద్యార్థులతో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. మాదక ద్రవ్యాలు సేవిస్తూ వాటి నుండి బయట పడాలని భావించే వారు పోలీస్ శాఖను సంప్రదిస్తే వారికి డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని అన్నారు. ఎవరైన మాదక ద్రవ్యాల విక్రయం, అక్రమంగా రవాణా, వినియోగిస్తున్న సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేసి చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై పోలీస్ అధికారులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, సీఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పంగులూరు : మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, అక్రమ మార్గాలు పట్టి నేరాలు చేస్తున్నారని, అందువల్ల మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని రేణింగవరం ఎస్ఐ కెకె తిరుపతిరావు కోరారు. జెడ్పి ఉన్నత పాఠశాల నుండి విద్యార్థినీ, విద్యార్థులతో బస్టాండ్ సెంటర్ వరకు సంకల్పం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీగిరి శ్రీనివాసరావు, రేణింగవరం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కారంచేడు : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ కె సురేష్ చెప్పారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో స్థానిక చిన్నవంతెన సెంటర్లో డ్రగ్స్ , మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మండలంలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అమ్మినా, తీసుకున్నా అలాంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేపల్లె : యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారం అవుతుందని సీఐ నజీర్ బేగ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుదవారం పట్టణంలో మౌంట్ ఫోర్ట్ స్కూల్ విద్యార్థులు, మహిళా పోలీసులతో స్థానిక రింగ్ రోడ్ సెంటర్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అమ్మినా, తీసుకున్నా అలాంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ హరిబాబు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంకి : మత్తు పదార్థాలు వాడటం వలన అన్ని విధాలుగా జీవితాలు నాశనం చేసుకుంటున్నారని పోలీస్ అధికారులు అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. ఎస్ఐ రత్నకుమారి మాట్లాడుతూ మత్తు పదార్థాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు.

మార్టూరు రూరల్ : దేశ భవిషత్తును కుంగదీసే మాదక ద్రవ్యాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐ ఎస్వి రాజశేఖరరెడ్డి కోరారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక రాయల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎఎస్ఐలు షేక్ సైదా, షేక్ మహబూబ్ బాషా, కోటేశ్వరరావు, సాయి, రామకోటేశ్వరరావు, రాజేష్, రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.

నగరం : స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల్లో మాదక ద్రవ్యాల నిర్మూలన, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జూన్ 14 నుండి 26 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్ వ్యతిరేకిస్తూ బుధవారం కళాశాలలో ఎన్సిసి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ డ్రగ్స్‌ను యువతకు ఎంత నష్టం చేస్తాయో వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వలన వచ్చే ఆరోగ్య సమస్యలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, ఆఫీస్ సూపరెండెంట్ అమరేష్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారాయణ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్, ఎన్సిసి ఆఫీసర్ వి సాంబమూర్తి పాల్గొన్నారు.

సంతమాగులూరు : విద్యార్థులు ఒక ఉన్నత లక్ష్యంతో చదువుకొని సమాజంలో రాణించాలని ఎస్ఐ నగేష్ కోరారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా పాఠశాల విద్యార్థులు, మహిళా పోలీసులతో కలిసి సిఐ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నగేష్ మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు.

పర్చూరు : యువత మత్తు మందుకు అలవాటు పడొద్దని సిఐ సీతారామయ్య చెప్పారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించడం మన అందరి బాధ్యతని అన్నారు. పోలీసులు, సెబ్ అధికారులు, విద్యార్థులచే బుధవారం ర్యాలీ నిర్వహించారు. బిఎఆర్ కళాశాల నుండి బొమ్మల సెంటర్ వరకు ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో సెబ్ సిఐ భుజంగరావు, ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వేటపాలెం : మాదక ద్రవ్యాలు వాడటం వల్ల అనేక అసాంఘిక అమానవీయ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఎస్ఐ జి సురేష్ అన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్లో మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవం అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శామ్యూల్, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు, బిబిహెచ్ జూనియర్ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : యువత మత్తు పదార్థాలు సేవించించడం వలన భవిష్యత్తు అంధకారం అవుతుందని ఎఎస్ఐ బాబురావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో పాఠశాల నుంచి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం శివన్నారాయణ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవం సందర్భంగా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె శ్రీనివాసరావు మాట్లాడారు. టీఎం రావు ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సి రామ కోటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చీరాల : ప్రస్తుతం సమాజంలో గంజాయి, మాదక ద్రవ్యాలకు యువత ఎక్కువగా బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని డిఎస్పి బేతపూడి ప్రసాద్ అన్నారు. యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా 1వ పట్టణ సిఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంలో వెలగపూడి రామకృష్ణ కళాశాల విద్యార్థుల ర్యాలి

అవగాహన ర్యాలీలో మాట్లాడుతున్న చీరాల డిఎస్పి ప్రసాద్

దశరథ రామయ్యకు నివాళి అర్పిస్తున్న కరణం

ఆదర్శనీయుడు దశరథరామయ్య

ప్రజాశక్తి - పంగులూరు

ఉన్నత వ్యక్తిత్వంతో ప్రజలకు సేవలందించిన ఆదర్శనీయుడు బెల్లంకొండ దశరథ రామయ్యని మాజీ శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. చందలూరు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తెలుగుదేశం సీనియర్ నాయకులు బెల్లంకొండ దశరథ రామయ్య దశదిన కర్మ బుధవారం చందలూరులో జరిగింది. దశరథ రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కెసిహెచ్ పున్నయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన సభలో బలరామకృష్ణమూర్తి మాట్లాడారు. తనతో రాజకీయంగా సన్నిహితంగా మెలిగిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఖోఖో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేసిన దశరథ రామయ్య క్రీడలను ఎంతో ప్రోత్సహించారని ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుర్ర భాస్కరరావు అన్నారు. దశరథ రామయ్య అజాతశత్రువని సిపిఎం నాయకులు హనుమంతరావు, పెంట్యాల రాధాకృష్ణ కొనియాడారు. కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ మద్దినేని నాగేంద్రప్రసాద్, విశ్రాంత హెచ్ఎం నార్ని తాతయ్య, రాఘవరాజు, కొల్లి సురేంద్ర, పెంట్యాల రామలింగస్వామి, కందిమల్ల నాగేశ్వరరావు, పెంట్యాల సుబ్బారావు, గుర్రం ఆదిశేకర్, బోరెడ్డి ఓబులురెడ్డి, గొల్లపూడి అంజయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.



రాధారాణి దంపతులను సన్మానిస్తున్న డిఇఓ వెంకటేశ్వర్లు

ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

ప్రజాశక్తి - చీరాల

ఉపాధ్యాయురాలు పి రాధారాణిని ఇంచార్జి డీఈఓ జి వెంకటేశ్వర్లు బుధవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని వాడరేవు జెడ్‌పి హైస్కూల్‌లో ఆమె ఇటీవల స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. ఎంఇఓ పుల్లెల సుబ్రహ్మణ్యశ్వరరావు మాట్లాడుతు ఉపాధ్యాయుల వైఖరి, ప్రవర్తన, ఆదర్శాలు సమాజానికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. ఉపాధ్యాయులు విలువలకు ప్రాధాన్యమిచ్చి పిల్లల సామర్థ్యాలకు అనుగుణంగా విద్యాబుద్దులు నేర్పించాలని అన్నారు. అనంతరం డీఈఓ, ఎంఈఓ సమక్షంలో అధ్యాపక బృందం, కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యార్థుల హర్షధ్వానాల మధ్య రాధారాణి, శ్రీరామచంద్ర మూర్తి దంపతులని సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె శ్రీనివాసరావు, వడలి రాధాకృష్ణ, ఎన్‌జిసి కో అర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, జయప్రద, నరసింహారావు, సికిందర్, మీర్జాన్, సూరిబాబు, లూకా, దండా నారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పట్ల సంతృప్తి

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు సెక్టార్లోని అంగన్‌వాడి కేంద్రాల పనితీరు బాగుందని, అంగన్‌వాడీ పిల్లలకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సౌకర్యాలు బాగానే అందుతున్నాయని పంగులూరు సెక్టార్ సూపర్వైజర్ ఎ జయప్రద అన్నారు. పంగులూరులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె బుధవారం సందర్శించారు. ఈ విద్యా సంవత్సరంలో అంగన్‌వాడీ కేంద్రం నుండి తొమ్మిది మంది విద్యార్థులను ప్రాథమిక పాఠశాలకు 1వ తరగతికి బదిలీ చేశామని చెప్పారు. చిన్న పిల్లలను ప్రతి నెలలో చేర్చుకుంటామని అన్నారు. పుష్టికరమైన ఆహారంతో పాటు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామని అన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పి రజిని, డి స్వర్ణలత, కె అన్నమ్మ, ఆయా ఎస్‌కె జాన్‌బి పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - వేమూరు

రైతులకు కిట్లు అందజేస్తున్న ఎంపీడీఓ, ఏఓ

మండలంలోని కుచ్చెళ్ళపాడులో చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. బాపట్ల ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ ఆర్ బాల మురళీధర్ నాయక్ అధ్యక్షత వహించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త జె రాధాకృష్ణ రైతులకు జొన్న పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు వివరించారు. జొన్న పంటలో ఆశించే కత్తెర పురుగు, ముప్వ పురుగు, బూజు తెగులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త ఎం ఉషారాణి మాట్లాడుతూ జొన్న పంటలో మేలైన రక విత్తనాలను ఎంపిక నంద్యాల తెల్ల జొన్న (ఎన్టిజె5) 95 నుండి100 రోజుల్లో దిగుబడి 18 నుండి 20 బస్తాల వరకు లభిస్తుంది అన్నారు. ఎంపీడీఓ సుబ్బారావు చేతుల మీదుగా రైతులకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎఓ సిహెచ్ సునీత, విఎఎ సిహచ్ జీవమణి, సర్పంచి గాజుల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఆర్కిడ్స్ స్కూలులో దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి - అద్దంకి

కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దంతాలు సంరక్షించుకోవచ్చని సిబార్ దంత వైద్య కలాశాల ప్రొఫెసర్ రాజశేఖర్ అన్నారు. స్థానిక ఆర్కిడ్స్ హైస్కూల్లో 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల వరకు సిభార్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహించారు. గుంటూరు సమీపంలోని తక్కెలపాడులోని సిబార్ దంత వైద్య కలాశాలకు చెందిన 14మంది జూనియర్ డాక్టర్ల బృందం, ప్రొఫెసర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. తీసుకునే ఆహారంలో చక్కెర పదార్థాలు దంతాల్లో నిలిచిపోతే పుచ్చిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం బ్రష్ చేసుకోవడంతో పాటు భోజన అనంతరం

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాజశేఖర్

నీటిని పుక్కిలించి వేయటం ద్వారా దంతాల్లో ఉండే మలినాలు తొలగిపోతాయన్నారు. వైద్య బృందం పరీక్షల్లో 10 మంది విద్యార్థులకు పుచ్చిపోయిన దంతాలను అక్కడికక్కడే తొలగించి చికిత్స చేశారు. అనంతరం వైద్య బృందానికి ఆర్కిడ్స్ ప్రిన్సిపాల్ పి కిరణ్ బాబు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎఎంసి చైర్మన్ ఎంపికపై నరేంద్రవర్మ కసరత్తు

ప్రజాశక్తి - బాపట్ల

వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త చైర్మన్ ఎన్నికపై కసరత్తు ప్రారంభమైందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో రైతు సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో నెల రోజుల్లో కమిటీ చైర్మన్‌ను నియమిస్తామని అన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు మార్కెట్ కమిటీకి కొత్త రూపం తెస్తామని చెప్పారు. అధికారులు రైతులకు నిత్యం అందుబాటులో ఉండి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను రైతులకు సమకూర్చి అన్నదాతలు అధిక ఆహార ఉత్పత్తులు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. రైతున్నలు లేనిదే దేశం అభివృద్ధి లేదన్న విషయాన్ని అధికారులు గ్రహించి రైతులకు మేలు చేకూర్చాలని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ప్రారంభమైందని, విత్తనాలు అందుబాటులో ఉంచి మద్దతు ధరకు రైతులకు విత్తనాలను అందజేయాలని అన్నారు. రైతులు పిర్యాదు చేయకూడదని అన్నారు. విత్తనాల కొరత ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామన్నారు.

వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

ఆర్‌బికెల ద్వారా రైతులకు అన్ని సేవలు అందించాలని ఆదేశించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేసే విధానంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం కౌలు రైతులు లేనిదే వ్యవసాయం చేసే వారు లేరని అన్నారు. కౌలు రైతులు పంట నష్టం జరిగిన సమయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి అధికారులు అండగా నిలవాలన్నారు. గత ప్రభుత్వంలో ఆర్‌బికెల ద్వారా అవినీతి, అక్రమాలు జరిగాయని అన్నారు. ఈ ప్రభుత్వంలో అలా జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. త్వరలోనే రైతుబజార్ ప్రారంభిస్తామని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో వ్యవసాయ శాఖలో పని చేసిన తాత్కాలిక ఉద్యోగులను వైసిపి అధికారంలోకి వచ్చాక తొలగించారని అన్నారు. త్వరలోనే వారిని విధుల్లోకి తీసుకుంటామన్నారు.

సమస్యను పరిష్కరించాలి

అధికంగా వర్షాలు కురిసి పొలాల్లో నిలుస్తున్న నీరు బయటకు వెళ్లేందుకు వీలు లేక, డ్రైనేజీలు అధ్వానంగా ఉండి, తూటి కాడ అడ్డుపడడంతో మురుగునీరు బయటికి పోకుండా ఉంటుందని, సమస్య పరిష్కరించాలని వ్యవసాయ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులపై వ్యవసాయ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ, జిల్లా అసిస్టెంట్ మార్కెటింగ్ అధికారి రమేష్ బాబు, జనసేన నాయకులు నామన వెంకట శివన్నారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర బాబు, వ్యవస్థాయ విలేజ్ ఎఒ చంద్రశేఖర్, పిట్టలవానిపాలెం, కర్లపాలెం మండలాలు వ్యవసాయ అసిస్టెంట్లు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతు గుర్తింపు కార్డులకు అర్జీలు పెట్టుకోవాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని కౌలు రైతులందరూ స్థానిక రెవిన్యూ అధికారుల వద్ద కౌలు రైతు గుర్తింపు కార్డులకు అర్జీలు నమోదు చేసుకోవాలని ఎఒ వేణుగోపాల్ తెలిపారు. ఎన్టీఆర్ బొమ్మ ఉన్న రైతు భరోసా కేంద్రంలో వివిఎలకు సూచించారు. కౌలు రైతు కార్డు కోసం ఆధార్ జిరాక్స్ తోపాటు పాస్పోర్ట్ సైజు ఫోటో, వారు కౌలుకు చేసే పొలం పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ తోపాటు వన్ బి అడంగల్ జిరాక్స్ ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తు ఫారంపై తప్పనిసరిగా రైతు సంతకంతో పాటు ఫోన్ నెంబర్ ఉండాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్నందున రైతులు దరఖాస్తులు చేసుకొని గుర్తింపు కార్డులు పొందాలని కోరారు.

పెరిగిన దేవుడు మాన్యం కౌలు రేట్లు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడు, జనకవరం, చిన్న మల్లవరం, కొండ మంజులూరు, తూర్పు కొప్పెరపాడు గ్రామాల్లో దేవుని మాన్యం భూముల కౌలు వేలం బుధవారం నిర్వహించారు. కోటపాడులోని చెన్నకేశవ స్వామి దేవాలయ భూములు గతంలో రూ.58,500 పాడగా, ఇప్పుడు రూ.70వేలకు పాడారు. కోటపాడులోని భోగేశ్వర స్వామి దేవాలయ భూములకు గతంలో రూ.1.95లక్షలు రాగా, ఇప్పుడు రూ.1,96,800లకు పాట వచ్చింది. జనకవరంలోని జరుగుల మల్లయ్య కుంట భూములకు గతంలో రూ.72,500 పాటరాగ, ఇప్పుడు రూ.79,800లకు పాట వచ్చింది. చిన్నమల్లవరంలోని వేణుగోపాలస్వామి దేవాలయ భూముల కౌలు వేలంకు ఎవరు రాని కారణంగా ఆగిపోయిందని దేవాదాయ శాఖ పంగులూరు గ్రూపు ఇఒ శ్రీనివాసరావు తెలిపారు. తూర్పు కొప్పెరపాడులోని మల్లేశ్వర స్వామి దేవాలయ భూములు లోగడ రూ.38,500రాగా ఇప్పుడు రూ.40వేలు వచ్చింది. తూర్పు కొప్పెరపాడులోని జనార్ధన స్వామి దేవాలయం భూములకు లోగడ రూ.83,500కాగా ఇప్పుడు రూ.80,700 వచ్చింది. తూర్పు కొప్పెరపాడులోని వీరగంధం వారి చెరువు భూములకు గతంలో రూ.19,500 కౌలు రాగా ఇప్పుడు రూ.19,700 వచ్చింది.

28న వైద్య శిబిరం

ప్రజాశక్తి - చీరాల

జిల్లాలో అత్యధిక సౌకర్యాలతో హెచ్‌సిజి ఎంఎన్ఆర్ హాస్పిటల్ క్యాన్సర్ చికిత్స అందిస్తున్నట్లు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్ శరత్‌బాబు తెలిపారు. ఈ నెల 28న స్థానిక ఏరియా వైద్యశాల్లో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నాగళ్ల ప్రదీప్ కుమార్ రెడ్డి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్షలు చేస్తారని, వివరాలకు 9652066322 సంప్రదించాలని కోరారు.

జగనన్న కాలనీలో మట్టి అక్రమ తవ్వకాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక జగనన్న కాలనీలోకి వెళ్లే మార్గంలో అక్రమార్కులు కాలువను ఆధారంగా చేసుకుని మట్టి అక్రమ త్రవ్వకాలకు పూనుకున్నారు. లబ్ధిదారుల గృహ నిర్మాణాలు చేపట్టుకొని బిల్లులు రాక, ఇసుక లేక నిలిచిపోయిన ఇళ్ల ప్రక్కనే సుమారు 3 నుండి 4అడుగుల లోతు తవ్వేశారు. వర్షపు నీరు చేరితే ఇళ్లు కాలువలోకి విరిగి పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. కాలువ తీయటానికి ఎలాంటి అనుమతులు లేకుండానే సుమారు 6 అడుగుల వెడల్పున 4అడుగుల లోతున అక్రమంగా మట్టిని తీసి వేరే ప్రాంతంలో తోలించారు. సమాచారం అందుకున్న విలేకరులు ఆ ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని గమనించి ఫోటోలు తీసి రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అప్పటికప్పుడే తహశీల్దారు ఐ మునిలక్ష్మి స్పందించి అక్రమార్కులను పిలిపించి అనుమతులు లేకుండా మట్టి ఎలా తీస్తారని, తక్షణమే పూడ్చివేయాలని, లేకుంటే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో అక్రమార్కులు తోలిన మట్టిని తిరిగి గుంటల్లో పోసి జెసిబితో చదును చేయించారు. అప్పటికే సుమారు 50ట్రక్కులకుపైగా మట్టిని తరలించారు. ఈ గుంటలు పూడ్చకపోతే కాలనీలోని మూడు లేఔట్లకు రహదారి లేకపోవడమే కాక భవిష్యత్తులో గృహాల్లో లబ్ధిదారులు నివసిస్తే వర్షాకాలంలో ఈ గుంటల్లో పిల్లలు, వృద్ధులు పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. అధికార పార్టీ నాయకుల కనుసనల్లో జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలపై ప్రజలు చర్చించుకుంటున్నారు. సాక్షాత్తు నివాస గృహాల మధ్యలోనే తవ్వకాలు చేపడితే బయట ప్రాంతాల్లో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానిస్తున్నారు.

జగనన్న కాలనీలో అక్రమ తవ్వకాలుతో ఏర్పడిన గుంట

సింథైడ్ ఫ్యాక్టరీని మూయించిన గ్రామస్తులు

ప్రజాశక్తి - మేదరమెట్ల

స్థానిక సింథైట్ మిర్చి ఫ్యాక్టరీని గురువారం గ్రామస్తులు ముగించారు. ఫ్యాక్టరీ వల్ల కారు రావడంతో చిన్న పిల్లలు, వృద్ధులు ఆరోగ్య రీత్యా బాధపడుతున్నారని, ఫ్యాక్టరీని మూసివేయాలని గతంలో కూడా ఎన్నోసార్లు గ్రామస్తులు ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కోరారు. యాజమాన్యం కారు రాకుండా తగు చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఊరుకున్నారు. అయితే నిన్న రాత్రి భయంకరమైన కారు వల్ల వాకింగ్‌కు వెళ్లిన వృద్ధులు పడిపోయారు. దీంతో బుధవారం ఉదయాన్నే గ్రామస్తులంతా కలిసి ఫ్యాక్టరీని మూసివేయాలని, ఈ ఫ్యాక్టరీ వల్ల అనేక జబ్బులు వస్తూ ఉన్నాయని డీజిఎం మహేంద్రతో మాట్లాడారు. వెంటనే స్పందించిన డీజిఎం తమ యజమాన్యంతో మాట్లాడుకుని ఫ్యాక్టరీని మూస్తున్నట్లు ప్రకటించి నోటీస్ బోర్డులో కూడా పెట్టించారు. ఆ తర్వాత గ్రామస్తులు ఫ్యాక్టరీకి వెళ్లే దారిలో రెండు చోట్ల మూడు అడుగుల కుంటలు తీయించారు. వాహనాలు, వ్యక్తులు ఫ్యాక్టరీలోకి వెళ్ళకుండా చర్యలు చేపట్టారు.

ఫ్యాక్టరీకి వెళ్లే దారిలో గుంతలు తీసిన దృశ్యం

కామేపల్లిలో అట్రాసిటీ కేసు విచారణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కామేపల్లి సమీపంలో గత నెలలో సిరి వెంచరకు కాపలా ఉన్న రాపూరి జానకిరామయ్యను అదే గ్రామానికి చెందిన జాష్టిరామయ్య, శేషగిరిరావు, వినోద్ అనువాళ్లు మద్యం తాగి జానకి రామయ్యను యానాది కులం పేరుతో దూషించి, గాయపర్చడంతో పోలీసు స్టేషన్లో అప్పట్లో కేసు నమోదు చేశారు. ఈ కేసును డిఎస్పి మురళీకృష్ణ బుధవారం విచారించారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీకేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేస్తానని అన్నారు. నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్, ప్రజా సంఘాల నాయకులు ఓర్సు శ్రీనివాసరావు డీఎస్పీని కలిసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాపూరి రవిబాబు, ఆనందరావు, కిషోర్, కోమటి గుంట శ్రీను, రాంబాబు, పి భాను తేజ, ఎస్‌కె సైదా పాల్గొన్నారు.

వికలాంగులను సత్కరిస్తున్న రోటరీ ప్రతినిధులు

వికలాంగులకు సన్మానం

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ సభ్యుల సహకారంతో ఇద్దరు వికలాంగులకు వీల్ ఛైర్లతో ఘనంగా సన్మానించారు. రోటరీ క్లబ్ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక రోటరీ భవన్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టినట్లు అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు తెలిపారు. గడిచిన 22ఏళ్ల నుండి సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. భవిష్యత్తులో కూడ సేవా కార్యక్రమాలు మరింత ఎక్కువగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సమాజ సేవకురాలు నర్రా లక్ష్మీసుధ, కార్యదర్శి ప%శీ%బి సదానందరెడ్డి, పాబోలు ఉదయభాస్కర్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కొల్లా నరేంద్ర కుమార్, కోట శ్రీనివాసరావు, కాల్వ సత్యనారాయణ, దండా శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రం, పాబోలు వెంకన్న, తోకల కృష్ణమోహన్, ఎవి కృష్ణారావు, కోడూరి సుబ్రమణ్యచారి, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

చెత్త ట్రాక్టర్లో అనాథ శవం..

ప్రజాశక్తి - బాపట్ల

ఇంటింటి నుండి చెత్తను తరలించే మున్సిపల్ ట్రాక్టర్లో అనాథ శవాన్ని స్మశాన వాటికకు తరలింపు పట్టణంలో చర్చనీయాంశం అయ్యింది. స్థానిక ఏరియా వైద్యశాల్లో అనాథ శవాన్ని స్మశాన వాటికకు చెత్త ట్రాక్టర్లో తరలించారు. అనాథ శవాలను తరలించేందుకు గతంలో పురపాలక సంఘంలో ఓ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఏరియా వైద్యశాల, ఇతర ప్రాంతాల్లో అనాథ శవాలను ఆ వాహనం ద్వారా స్మశాన వాటికకు తరలించి అంతిక్రియలు నిర్వహించేవారు. అయితే ప్రస్తుతం ఆ వాహనం చెడిపోవడంతో మరమ్మత్తులకు నోచుకోక పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మూలబడి మూలుగుతోంది. అయితే ప్రస్తుతం పురపాలక సంఘంలో వివిధ హొటళ్లు, నివాసాల్లో వచ్చే చెత్తను తరలించే ట్రాక్టర్లో అనాథ శవాన్ని తరలించడంతో అధికారుల తీరుపై ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అనాథ శవాలను తరలించే మున్సిపల్ వాహనానికి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

మట్టి నమూనా పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పుల్లరిపాలెం గ్రామంలో రైతులకు మట్టి ఆరోగ్య కార్డు గురించి అవగాహన కల్పిస్తున్నట్లు వ్యవసాయ అధికారి విశ్వనాథం తెలిపారు. భూసార పరీక్షల వల్ల నేలలోని పోషక విలువలను తెలుసుకొని అధిక పరిమాణంలో వాడే ఎరువులను తక్కువుగా వాడుకొని రైతులు ఖర్చు తగ్గించుకునే విధంగా బుధవారం సూచనలు చేశారు. అదే విధంగా కౌలు రైతులకు ఉపయోగకరమైన పంట సాగుదారుల హక్కు పత్రం సిసిఆర్సి కార్డులను అర్హులైన రైతులకు అందజేసే విధంగా విఎఎ, విఆర్ఒలకు సూచనలు చేశారు. ఇప్పటి వరకు ఇచ్చిన సీసీ ఆర్సి కార్డులను తనిఖీ చెశారు. కార్యక్రమంలో విఎఎ సాంబశివరావు, విఆర్ఒ కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాశక్తి - చీరాల

దీర్ఘకాలంగా సైనసైటిస్, ట్రాన్సెల్స్, అడినోయిడ్స్, ఉబ్బసం, శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారికి ఆయుర్వేద వైద్య నిపుణులు, ఇడుపులపాడు రాధాకృష్ణ హాస్పిటల్ ఎండి, ఆయుర్వేదం, పంచకర్మ స్పెషలిస్ట్ డాక్టర్ మురళీకృష్ణచే శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో గురువారం మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ఉచిత కన్సల్టేషన్, ఉచితంగా మందులు ఇవ్వబనున్నట్లు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు తెలిపారు.

పద్ధతి మార్చుకోకపోతే..

వాలీబాల్ టీమ్ అవుతుంది..

వైసిపి అధినేత జగన్ తీరుపై మంత్రి గొట్టిపాటి ఆగ్రహం

ప్రజాశక్తి-అద్దంకి

మీ రాజకీయాలు మార్చుకోకుంటే క్రికెట్ టీమ్ కాస్తా వాలీబాల్ టీమ్ అవుతుందని మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు. జగన్ బెదిరింపు రాజకీయాలకు కాలం చెల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలంటూ ఎపి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పీకర్‌కు రాసిన లేఖపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. అమరావతిలోని సచివాలయంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ సభాపతిని లక్ష్యంగా చేసుకుని వక్ర భాష్యంతో జగన్ లేఖ రాశారని మండిపడ్డారు. ఆయన బెదిరింపు రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. జగన్ ఇకనైనా ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయాలు చేయాలని హితవు చెప్పారు. లేదంటే ఇప్పుడున్న క్రికెట్ టీం కాస్తా వాలీబాల్ టీం అవుతుందని ఆయనకున్న ఎమ్మెల్యేల సంఖ్యను గుర్తు చేస్తూ హెచ్చరించారు. జగన్‌ను ప్రజలు పాతాళానికి తొక్కేశారని అన్నారు. అయినప్పటికీ చంద్రబాబు పెద్ద మనసుతో ఆయనకు గౌరవం ఇవ్వాలని ఆదేశించారని అన్నారు. సిఎం చంద్రబాబు సూచనతోనే అర్హత లేకున్నా గౌరవం లభించిందని గుర్తుచేశారు. ఆయన వాహనాన్ని కూడా లోపలికి అనుమతించారని పేర్కొన్నారు. అయినప్పటికీ స్పీకర్‌ను లక్ష్యంగా చేసుకుని లేఖ రాసి తన బుద్ధి మారలేదని నిరూపించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్

వికలాంగుడైన కార్మికుడు

ప్రజాశక్తి-చీమకుర్తి

గ్రానైట్ గనులలో నిబంధనల ఎడల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రానైట్ గనిలో పనిచేసే కార్మికుడు చేయి పొట్టుకోవాల్సి వచ్చింది. రామతీర్థం సమీపంలోని రాసన్ గ్రానైట్ కంపెనీలో మంగళవారం సాయంత్రం 5 గంటల 50 నిమిషాల సమయంలో రిగ్ బ్లాస్టింగ్ నిర్వహించారు. రిగ్ బ్లాస్టింగ్ జరుగుతున్న విషయాన్ని రాసన్ కంపెనీ వారు పక్క క్వారీల వాళ్ళకు తెలియపరచాలి. ఆయా క్వారీల వాళ్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ బ్లాస్టింగ్ విషయాన్ని తెలియపరచలేదు. బ్లాస్టింగ్ సమయంలో పైకి లేచిన రాయి విసురుగా వచ్చి ప్రక్కనే ఉన్న జయమినరల్స్‌లో ఆఫీసు సమీపంలో ఉన్న క్వారీ మేట్ కెవి ఆనంద్‌బాబు చేయికి బలంగా తగలడంతో చేయి నుజ్జునుజ్జయింది. చికిత్స నిమిత్తం ఆయనను విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు ఆనంద్‌బాబు చేయిని తొలగించారు. జయమినరల్స్ జనరల్ మేనేజర్ ప్రసాద్ స్థానిక పోలీసుస్టేషన్‌లోనూ, డిడిఎంఎస్ అధికారికి ఫిర్యాదు చేశారు. స్థానిక సిఐ దుర్గాప్రసాద్ జయమినరల్స్, సన్‌రాక్ గనుల ప్రాంతాలను పరిశీలించి.. కేసు నమోదు చేశారు.

గ్రానైట్ క్వారీలో పరిశీలిస్తున్న సిఐ దుర్గాప్రసాద్

నిబంధనలు తుంగలో తొక్కిన యాజమాన్యాలు:

గ్రానైట్ గనుల యజమానులు క్వారీయింగ్ నిబంధనలు పాటించకపోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. రిగ్ బ్లాషింగ్ సమయంలో 500 మీటర్ల పరిధిలోని అన్ని క్వారీల వాళ్లకు తెలియపరచాలి. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల మధ్యలోనే బ్లాస్టింగ్ నిర్వహించాలి. నిబంధనలు పాటించడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రమాదాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

వైసిపి అక్రమ నిర్మాణాలపై చర్యలు

- అభివృద్ధి మరిచి అడ్డదారుల్లో భవనాలు నిర్మించారు..
- బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ

ప్రజాశక్తి-బాపట్ల

అనధికారిక నిర్మాణమైన వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంపై మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు అన్నారు. బుధవారం బాపట్ల పట్టణం టీచర్స్ కాలనీ వద్ద ఉన్న జిల్లా వైసీపీ కార్యాలయాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి లేక అధ్వాన స్థితిలో ఉంటే ప్రభుత్వ సొమ్ముతో పార్టీ కార్యాలయాలను అనధికారికంగా నిర్మించారని ఆరోపించారు. అధికారం ఉందని అడ్డదిడ్డంగా అనుమతులు లేకుండా భవనాలను నిర్మించారని వివరించారు. బాపట్ల ఆర్టీసీకి చెందిన భూమిలో వైసిపి కార్యాలయంకు భూమి పూజ చేసే సమయంలో ఆర్టీసీ అధికారులు అడ్డుకొని వైసీపీ శ్రేణులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సందర్భంలో అధికారంలో ఉన్న తమపైనే ఫిర్యాదు చేస్తారా.? అని అప్పటి ఆర్టీసీ డిఎంను బదిలీ చేసిన విషయం తెలిసిందేనన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన భవనాలను కూల్చాలా.? ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించాలా.? అనే విషయంపై పార్టీ అధిష్టానం త్వరలో నిర్ణయం తీసుకుంటుందన్నారు. వైసిపి కార్యాలయాన్ని పరిశీలించిన వారిలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు, జనసేన పార్టీ నాయకులు నామన వెంకట శివన్నారాయణ, పట్టణ అధ్యక్షుడు గోలపల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసిపి భవనాన్ని పరిశీలిస్తున్న నరేంద్రవర్మ

ప్రకాశం భవనంలో మౌలిక సదుపాయాల కల్పన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా పరిపాలనా కేంద్రమైన ప్రకాశం భవనంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునీకరణ పనులు చేపట్టినట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. వీటికి సంబంధించిన శిలాఫలకాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రకాశం భవనానికి వచ్చే సందర్శకులు, ప్రజల సంఖ్య తగ్గింతతో గ్రానైట్ తో ఫ్లోరింగ్, విద్యుత్ వైర్ల మార్పిడి, మెట్ల రైలింగ్, ల్యాండింగ్, రంగులు వేసే పనులు, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్ల ఛాంబర్ల మరమ్మతు పనులను చేపట్టమన్నారు. ఇవి దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత, పనులను పర్యవేక్షించిన ఏ.పి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, పబ్లిక్ హెల్త్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధ్యతతో విధులు నిర్వర్తించండి

బాధ్యతతో విధులు నిర్వర్తించి, పని చేస్తున్న శాఖకు మంచిపేరు తీసుకురావాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కారుణ్య నియామకాలలో 16 మందికి కలెక్టర్ దినేష్ కుమార్ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత, పరిపాలనాధికారి శ్రీకాంత్, సూపరింటెండెంట్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఆదిమూలపు సురేష్

ఖాసింబీ మృతికి మాజీ మంత్రి సురేష్ నివాళి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ వైసీపీ పట్టణ కన్వీనర్ షేక్.పటేల్ తల్లి షేక్ ఖాసింబి బుధవారం మతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ శింగరాయకొండలోని షేక్ పటేల్ నివాసానికి వచ్చి.. ఖాసింబి మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డిని కలిశారు. మాజీ మంత్రి సురేష్ వెంట వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్ సుల్తాన్, షేక్ కరీం, ఎస్.కె సలీంబాషా, మాజీ సర్పంచ్ చుక్కా కిరణ్‌కుమార్ ఉన్నారు.

జెండా ఊపి.. ర్యాలీని ప్రారంభిస్తున్న ఏఎస్పీ నాగేశ్వరరావు

మత్తు పదార్థాలతో

జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

- మత్తు పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు
- ర్యాలీని ప్రారంభించిన ఏఎస్‌పి కె.నాగేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మత్తు పదార్ధాల వాడకంతో నూరేళ్ళ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్ధాలు కలిగి ఉన్నా, రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్‌పి కె.నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద అవగాహన ర్యాలీని ఏఎస్‌పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు, సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ కర్నూల్ రోడ్డు మీదగా ఆర్టీసీ బస్ స్టాండ్ వరకు సాగింది. మానవహారం చేపట్టి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడతామని, వాటిని దరిచేరనీయమని, మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని స్థాపించడంలో తమవంతు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏఎస్‌పి మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి బానిసలై కొంతమంది యువత వారి భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్షణకాలం సంతోషం కోసం నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకోవద్దన్నారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకొని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. జిల్లాలో ఎవరైనా గంజాయి, మాదక ద్రవ్యాలపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులు, లేదా డయల్ 112/100కు, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 కు తెలియజేయాలన్నారు. సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 14500 సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఐబి ఈఎస్ రవి కుమార్, ఒంగోలు డిఎస్పీ కిషోర్‌బాబు, ఒంగోలు టు టౌన్ సిఐ జగదీష్, ఒంగోలు ఎస్ఐబి సిఐ సూర్యనారాయణ, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, ఎస్సైలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అడ్వాన్స్ సప్లిమెంటరీ 'శ్రీ ప్రతిభ' ప్రభంజనం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జూనియర్ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపిసి, బైపిసి విభాగాలలో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులను అందుకున్నారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు 467 మార్కులను ఒకరు, 466 మార్కులు ఒకరు, 465 మార్కులను ఏడుగురు, 464 మార్కులను 8 మంది, 463 మార్కుల 9 మంది అందుకున్నారు. 462 మార్కులను ఏడుగురు, 461 మార్కులను ఆరుగురు, 460 మార్కులను ఎనిమిది మంది విద్యార్థులు సాధించారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు 433 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో గొర్ల శ్రుతి 467, చిన్నపరెడ్డి వెంకట త్రిష 466, బాదం యోగలక్ష్మి 465, అట్ల వెంకట ప్రసాద్ 465, శతపత్రం బాలకృష్ణ 465, కుమ్మర వెంకట కళ్యాణరామ్ 465, నవులూరి శ్రీ మహాలక్ష్మి 465, నాగినేని లక్ష్మి దీపిక 465, కొణిజేటి వెంకట సాయి పూజిత 465 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో వెలుగు హాసిని 433 మార్కులు, దొండపాటి స్నేహారెడ్డి 426 మార్కులు అందుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఇఒ నల్లూరి జయప్రకాశ్ నారాయణ్ అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న నల్లూరి వెంకటేశ్వర్లు

హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

ప్రజాశక్తి-మార్కాపురం

హత్య కేసులో నిందితుడికి జీవితఖైదుతో పాటు జరిమానా విధించారు. మార్కాపురంలోని 6వ అదనపు జిల్లా జడ్జి శుభవాణి పై తీర్పును మంగళవారం ఇచ్చారు. అర్ధవీడు మండలంలోని పాపినేనిపల్లి గ్రామంలో వృద్ధురాలు ఒకరు మృతి చెందగా 2017 ఫిబ్రవరి 27న పెద్దఖర్మ జరిగింది. ఆ రోజున మద్యం తాగేందుకు పోలేపల్లి శ్రీనివాసులు అనే వ్యక్తి ఆలమూరి రమణయ్యను డబ్బులు అడిగాడు. డబ్బు అడిగిన వ్యక్తి రమణయ్యకు స్వయాన బావమరిది. డబ్బు ఇవ్వకపోవడంతో పోలేపల్లి శ్రీనివాసులు బావ రమణయ్యతో గొడవకు దిగాడు. బావ రమణయ్యను కత్తితో పొడిచి గాయపరిచాడు. దీంతో ఆసుపత్రికి తరలించిన తరువాత రమణయ్య మరణించాడు. ఆయన భార్య ఆలమూరి సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు అప్పట్లో అర్ధవీడు పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదైంది. ఈ కేసును విచారించగా నేరం రుజువు కావడంతో నిందితుడు శ్రీనివాసులకు జీవితఖైదుతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ జడ్జి శుభవాణి తీర్పును వెల్లడించారు. బాధితుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ బాలునాయక్ వాదించారు.